గుట్టలో వైభవంగా తిరువీధి సేవ

క్షేత్రపాలకుడికి హారతి ఇస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, జూలై 16 : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామివారికి తిరువీధి సేవ అత్యంత వైభవంగా సాగింది. మంగళ వారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించారు. స్వామివారిని గరుఢ వాహనంపై, అమ్మవారిని తిరుచ్చి వాహనంపై వేంచేపు చేసి తిరుమాఢ వీధుల్లో ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. స్వామివారికి కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. సాయంత్రం స్వామివారికి దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి ప్రధానాలయం ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకు పూజ జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 6వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 12,96,532 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌కు సన్మానం

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం), జూలై 16 : రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌ను పార్ట్‌టైం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలగందుల శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లోని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సన్మానించారు. గ్రంథాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైం ఉద్యోగులు, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు.

'మోటార్ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాషా

చౌటుప్పల్, జూలై 16 : మోటార్ కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ పాషా అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఆందోళ్ మైసమ్మ మినీ గూడ్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టాలన్నారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా 58 ఏండ్లు నిండిన కార్మికులకు రూ.7వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవయ్య, నందీశ్వర్, దాసు, వెంకటేశం, గురువయ్య, సురేందర్, నరేందర్, జంగయ్య పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగి కుటుంబానికి నగదు సాయం

మహేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

బీబీనగర్, జూలై 16 : సౌత్ సెంట్రల్ రైల్వేలో విధులు నిర్వహిస్తున్న గూడూరు గ్రామానికి చెందిన సుడి మహేందర్‌రెడ్డి సోమవారం మౌలాలిలో విధులు ముగించుకొని వస్తుండగా.. ప్రమాదవశాత్తు రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్, యూనియన్ నాయకులతో కలిసి మహేందర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. యూనియన్ తరపున రూ.2లక్షల ఇన్సూరెన్స్, రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ మౌలాలి డివిజనల్ కోశాధికారి నరసింహారెడ్డి, సీసీఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, బ్రాంచ్ చైర్మన్ కుమారస్వామి పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఆత్మకూరు(ఎం) ఉన్నత పాఠశాలలో సన్మానం పొందిన ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం), జూలై 16 : మండల కేంద్రం, కూరెళ్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో మంగళవారం సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు మహదేవరెడ్డి, దామోదర్, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్లు, ఎస్ఎంసీ మాజీ చైర్మన్లు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి : సీపీఎం

బొమ్మలరామారం, జూలై 16 : గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని 9, 10వ వార్డుల్లో మంగళవారం సీపీఎం నాయకులు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 3వేల కుటుంబాలు రేషన్ కార్డులు, ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. రైతులు తీసుకున్న గోల్డ్‌లోన్‌ను కూడా మాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బ్రహ్మచారి, కిష్టయ్య, రమేశ్, లక్ష్మయ్య, పున్నమ్మ, ఎల్లయ్య, నర్సింహ పాల్గొన్నారు.

పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన ఐదుగురికి రిమాండ్

పోలీసుల విధులకు ఆటంకం కలిగించి అరెస్ట్ అయిన నిందితులు

రామన్నపేట (వలిగొండ), జూలై 16 : పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ల విధులకు ఆటంకం కలిగించి బూతులు తిడుతూ దాడి చేసిన ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అరూరు గ్రామంలో సోమవారం రాత్రి 12గంటల సమయంలో ఐదుగురు వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా మూడు బైక్‌లు పెట్టి నిలిచి ఉన్నారు. మొబైల్ వాహనంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు అర్ధరాత్రి ఇక్కడేం పని ఇంటికి వెళ్లండని సూచించారు. దాంతో 'మాకు చెప్పడానికి మీరెవరు.. మీరు ఇద్దరే.. మేం ఐదుగురం ఉన్నాం.' అంటూ బూతులు తిడుతూ కానిస్టేబుళ్లపై దాడిచేసి గాయపరిచారు. తమ విధులకు ఆటంకం కల్గించిన వారిపై చర్యలు తీసుకోవాలని కానిస్టేబుళ్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితులు కొప్పుల మత్స్యగిరి, నార్కట్‌పల్లి నవీన్, కళ్లెం వీరస్వామి, ఎండీ సబీల్, వీర్లపల్లి శేఖర్‌ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

• ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తిరుమలాపురంలో మొక్క నాటుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

తుర్కపల్లి, జూలై 16 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని తిరుమలాపురం గ్రామంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో కలిసి మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకంతోనే వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని ఎమ్మెల్సీ మల్లన్న పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. అనంతరం గంధమల్ల గ్రామం నుంచి భువనగిరి వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించారు. బద్దుతండాలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గిరిజనులతో కలిసి సీత్లా పండుగలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, మండల ప్రత్యేకాధికారి సురేశ్, తాసీల్దార్ దేశియా, ఎంపీడీఓ రూన్సీలక్ష్మీబాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్‌యాదవ్, చైతన్య పాల్గొన్నారు.

సాగు జలాలు అందించడమే సర్కారు లక్ష్యం

రాజాపేట, జూలై 16 : రైతన్నలకు సాగు జలాలు అందించడమే సర్కారు ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని పొట్టిమర్రి వద్ద కట్టు కాల్వను మంగళవారం రైతులతో కలిసి పరిశీలించారు. కట్టు కాల్వ పూర్తిగా పూడిపోయిందని, కాల్వ పునరుద్ధరణ పనులు చేపట్టాలని రైతులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లారు. కాల్వ పునరుద్ధరణ పనులకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నామని, పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. కాల్వ మరమ్మతులు పూర్తయితే రాజాపేట, యాదగిరిగుట్ట మండలాల్లోని నాలుగు గ్రామాలకు సాగు నీరందుతుందని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నెమిలె మహేందర్‌గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతీప్రవీణ్, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, నాయకులు పెంటయ్యగౌడ్, భానుప్రకాశ్ గౌడ్, కేదారి, నరేశ్, బక్కయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట : నియోజకవర్గంలోని 8మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, నాయకులు హేమేందర్‌గౌడ్, అరుణ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో దొంగల బీభత్సం

తాళం వేసిన పలు ఇండ్లల్లో చోరీ.. బంగారం, నగదు అపహరణ

సీసీ పుటేజీలో అనుమానిత వ్యక్తి

యాదగిరిగుట్ట, జూలై 16 : యాదగిరిగుట్టలో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. తాళాలు వేసిన పలు ఇండ్లల్లో చొరబడి బీరువాలో ఉన్న బంగారం, నగదును అపహరించారు. పట్టణంలోని గాంధీనగర్‌లో పాత పోస్టాఫీస్ ఎదురు వీధిలో దేవస్థాన ఉద్యోగి రాజు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి మల్లాపురం గ్రామంలో తన మామ దశదిన కర్మకు వెళ్లాడు. మంగళవారం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉన్నది. ఇంట్లోకి వెళ్లి చూడగా.. బీరువాలో ఉన్న 4తులాల బంగారం, 3 తులాల వెండి ఆభరణాలు, రూ.50 వేల నగదు పోయినట్లు గుర్తించాడు. అంగడి బజార్‌లోని భూపతి రవీందర్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లగా దుండగులు తాళాన్ని రంపంతో కోసి ఇంట్లో ఉన్న 5 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.3 వేల నగదు, 30 గ్రాముల వెండి దోచుకెళ్లారు. వీఆర్వో బాలకృష్ణ ఇంటి తాళం పగులగొట్టి 2 తులాల బంగారం, రూ.40 వేల నగదు చోరీ చేశారు. వీటితోపాటు తాళం వేసిన పలు ఇండ్లల్లో చోరీకి యత్నించినట్లు తెలుస్తున్నది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్ టీమ్ రప్పించి వేలిముద్రలతో పాటు పలు ఆధారాలు సేకరించారు. పట్టణంలోని ప్రధాన రహదారులలో ఉన్న సీసీ టీవీ పుటేజ్‌లను పరిశీలించారు.

సీసీ పుటేజీలో రికార్డు..

సోమవారం అర్ధరాత్రి 1:35 గంటల సమయంలో ఓ వ్యక్తి ఇండ్లను పరిశీలిస్తూ అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు సీసీ కెమెరాలో రికార్డయింది. నెత్తికి టోపి, గడ్డం ఉన్న వ్యక్తి జీన్స్ ప్యాంట్, టీ షర్టు వేసుకుని ఉన్నాడు. చేతిలో కర్ర, నడుముకు రాడ్డు, ఇతర ఆయుధాలతో కనిపించాడు. చేతిలో మొబైల్ ఫోన్ టార్చిలైట్‌తో చెప్పులు లేకుండా చడిచప్పుడు కాకుండా దొంగతానికి పాల్పడినట్లు కనిపించింది. అయితే.. ఒకే రాత్రి మూడు ఇండ్లల్లో చోరీకి పాల్పడింది ఒక్కరా.. లేక గ్యాంగ్‌గా వచ్చారా? అన్న అనుమానం కలుగుతుంది.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి

మోత్కూరు : పనకబండలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రామన్నపేట, జూలై 16 : మూడేండ్లు పైబడిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత అన్నారు. అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా రామన్నపేట, మునిపంపుల గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్షరాభ్యాసం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో పిల్లలకు చదువుతోపాటు పోషక విలువలు కలిగిన ఆహారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జి.లలిత, ప్రవీణ, సువర్ణ, రేణుక, పుష్ప, కవిత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లను ఆదరించాలి

ఆత్మకూరు(ఎం) : ఐదు సంవత్సరాల్లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి ఆదరించాలని సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట అంగన్‌వాడీ పాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని సర్వేపల్లి, మొరిపిరాల గ్రామాల్లో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, ఆండాలు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, పిల్లలు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో టీచర్ టి.రేణుక, తల్లులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి : సీపీఎం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట (వలిగొండ), జూలై 16 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి నిరంతర వైద్య సేవలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాటలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే నిర్వహించి మాట్లాడుతూ ముగ్గురు డాక్టర్లకు గాను ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఖాళీగా ఉన్న డాక్టర్, మూడు ఏఎన్ఎం, నైట్ వాచ్‌మన్, స్వీపర్, మేల్ సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేశం, నర్సింహ, మల్లేశం, లక్ష్మయ్య, యాదయ్య, గణేశ్, యాదగిరి పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

• బీజేపీ ఆధ్వర్యంలో నిరసనలు

చౌటుప్పల్ : ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట/ ఆలేరు రూరల్/ రాజాపేట/ ఆత్మకూరు(ఎం)/ తుర్కపల్లి/ బొమ్మలరామారం/ భువనగిరి అర్బన్/ చౌటుప్పల్/ రామన్నపేట/ అడ్డగూడూరు/ మోత్కూరు/ మోటకొండూర్, జూలై 16 : షరతులు లేకుండా రైతులందరికీ ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. తెల్లరేషన్ కార్డు నిబంధనను వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా బీజేపీ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, రామన్నపేట, అడ్డగూడూరులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజాపేట, మోత్కూరులో రాస్తారోకో నిర్వహించారు. బొమ్మలరామారం, మోటకొండూరులో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

31న మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఎన్నికలు

భూదాన్ పోచంపల్లి, జూలై 16 : పట్టణంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఎన్నికను ఈ నెల 31న నిర్వహించనున్నట్లు పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి భారత బాలరత్నం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ ధర్మ కమిటీలో ధర్మకర్తలుగా నియమించుటకు 11మందికి గాను శాశ్వత దైవారాధన నుంచి ఇద్దరు పురుషులు, శాశ్వత కల్యాణకర్తల నుంచి ఇద్దరు పురుషులు, సాధారణ సభ్యుల నుంచి 4 పురుషులు, అన్ని విభాగాల నుంచి ముగ్గురు మహిళలను ధర్మకర్తలుగా నియమించనున్నట్లు పేర్కొన్నారు. దేవాలయ నూతన ధర్మకర్తల మండలిలో 15మంది సభ్యులకు గాను 12 మంది పురుషులు, ముగ్గురు మహిళలతో కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. దేవాలయానికి బకాయిలు, అప్పులు ఉంటే ఎన్నికకు ఒక రోజు ముందు చెల్లించాలని సూచించారు. మహాజన సంఘం రూపొందించిన నిబంధనలను పద్మశాలీలందరూ తప్పక పాటించాలని కోరారు.

'షరతుల్లేకుండా రైతు రుణమాఫీ చేయాలి'

బీబీనగర్, జూలై 16 : ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతుబంధు సమితి మండల మాజీ కో ఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కాల పరిమితి, రేషన్ కార్డుతోపాటు అనేక నిబంధనలు పెట్టడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఏ స్కీమ్ ద్వారా రుణం తీసుకున్నా ఎప్పటి నుంచి బ్యాంకులో రుణాలు ఉన్నా వర్తింపజేయాలని కోరారు. వరి నాట్లు వేస్తున్నందున తక్షణమే రైతుల అకౌంట్లలో రైతు భరోసా జమ చేయాలని పేర్కొన్నారు. కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు.

ఫొటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

బీబీనగర్, జూలై 16 : హైదరాబాద్‌లో ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరుగనున్న ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌ను జిల్లా ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బీమిడి మాధవరెడ్డి మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. సంఘం మండలాధ్యక్షుడు యాస నర్సింహారెడ్డి, ఫొటోగ్రాఫర్స్ శివరామ్‌రెడ్డి, బాలకృష్ణ, బాలరాజు, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్, సురేశ్, దశరథ, మనోహర్, కృష్ణ, రమేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

రైతు నేస్తంపై అవగాహన

ఆత్మకూరు(ఎం), జూలై 16 : రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ దృశ్య విధానం ద్వారా మంగళవారం రైతులకు సాగు విధానంపై అవగాహన కల్పించారు. ఆరుతడి పంటలతోపాటు యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమంలో ఏఓ సుజాత, ఏఈఓ మనీషా, రైతులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి స్టెచర్ అందజేత

బొమ్మలరామారం, జూలై 16 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా పనిచేస్తున్న శ్రావణ్‌కుమార్ బదిలీ అయిన సందర్భంగా రూ.25వేల విలువైన స్టెచర్, వీల్‌చైర్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

• ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, జూలై 16 : పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి, 8వ వార్డులో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన సంరక్షణతోనే మాతృభూమి రక్షింపబడుతుందన్నారు. వన మహోత్సవంపై ప్రజలకు అవగాహన కల్పించి ఇంటి ఆవరణలో, ఖాళీ స్థలాల్లో, విద్యాలయాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధిలో అధిగమించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, కమిషనర్ పి.రామానుజులరెడ్డి, కౌన్సిలర్ పి.స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సహకారం పేదలకు ఆసరా : ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, జూలై 16 : దాతల సహకారం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆప్టిమస్ డ్రగ్స్ ప్రైవేట్ కంపనీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా దవాఖానకు అందజేసిన వైద్య పరికరాల పనితీరును మంగళవారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.గంగాధర్, సూపరింటెండెంట్ చిన్నానాయక్, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్మారంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

భావితరాలకు మంచి వాతావరణం అందించాలి

• తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, జూలై 16 : భావి తరాలకు కాలుష్యం లేని మంచి వాతావరణం అందించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, చెట్లు ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, మండల ప్రత్యేకాధికారి అయిలయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోలెబోయిన లింగయ్యయాదవ్, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, నాయకులు జోజి, లక్ష్మయ్య, విద్యాసాగర్, వీరలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

డెంగీ నివారణకు చర్యలు : మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

కాల్వలో ఆయిల్ బాల్స్ వదులుతున్న మున్సిపల్ సిబ్బంది

మోత్కూరు, జూలై 16 : డెంగీ నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని వరద కాల్వలో మంగళవారం ఆయిల్ బాల్స్ వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల డెంగీ ప్రబలుతుందన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ, చెత్తాచేదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, వీధుల్లో మురుగు కాల్వలను శుభ్రం చేయడంతోపాటు బ్లీచింగ్ చల్లిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్ కుమార్, వీరస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తి చేయాలి : సీపీఎం

కుంగిన కట్టను పరిశీలిస్తున్న నాయకులు

భువనగిరి అర్బన్, జూలై 16 : భువనగిరి పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చే పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. పట్టణంలోని పెద్ద చెరువు కట్ట కుంగిన ప్రదేశంతో పాటు నిలిచిన పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పెద్ద చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా ఆధునీకరించేందుకు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించిందన్నారు. అర్ధాంత